సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 12 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | గురువారం 02-04-2026

★హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది

★ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

★ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు

★ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు.

★"గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది.

★అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని అన్నారు.

★రాజధానిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు

★ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బాధ్యతగా తీసుకున్నాం..
# వెలుగులు నింపాం

**ఇక ఇంచు కూడా కదిలించలేరు**

**ఒకే ఒక రాజధాని... అమరావతికి ఇక తిరుగులేదు**

**హిట్ అండ్ రన్ కంటే దారుణం**


**స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి**



ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ, "గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని అన్నారు. రాజధానిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు.

మిగతా 2లో

## అమరావతి ఒక్కటే ఉందా..
# పోలవరం ఏమైంది



❄రాష్ట్రంలో అమరావతి ఒక్కటే ఉందా అని, పోలవరం ఏమైందని వైసీపీ నేత మల్లాది విష్ణు ప్రశ్నించారు.

❄అమరావతి చట్టబద్ధత బిల్లు లోక్‌సభ లో ఆమోదం పొందిన వేళ ఆయన స్పందించారు.

❄ఏపీ రాజధాని అమరావతికి తాము వ్యతిరేకమని ప్రచారం చేస్తున్నారని మల్లాది విష్ణు మండిపడ్డారు

రాష్ట్రంలో అమరావతి ఒక్కటే ఉందా అని, పోలవరం ఏమైందని వైసీపీ నేత మల్లాది విష్ణు ప్రశ్నించారు.అమరావతి చట్టబద్ధత బిల్లు లోక్‌సభ లో ఆమోదం పొందిన వేళ ఆయన

మిగతా 2లో

## మేం రాజకీయాలు చేయడం లేదు...
# మేం కోరేది ఒక్కటే



⌘ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలని, ఇది రాష్ట్రానికే గర్వకారణం కావాలని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

⌘అమరావతి అనేది కేవలం రాజధాని కాదని, అదొక విశ్వాసం, త్యాగం, సామాజిక ఒప్పందం అని ఆమె అభివర్ణించారు.

⌘అమరావతి అంశం ఒక వివాదం కాదని, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఇదొక పరీక్ష అని పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలని, ఇది రాష్ట్రానికే గర్వకారణం కావాలని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అమరావతి అనేది కేవలం

మిగతా 2లో

## నూతన ప్రతిపాదనలు
# - రూ. 915 కోట్ల అంచనాలు

**పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు కృషి**

●సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం:

●పెండింగ్ లో ఉన్న కీలక పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టుల ఆమోదానికి విజ్ఞప్తి.. రూ. 900 కోట్లకు పైగా విలువైన 9 కొత్త ప్రతిపాదనలపై డీపీఆర్ ల సమర్పణ

●ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద ఆధ్యాత్మిక, ఐకానిక్ కేంద్రాల అభివృద్ధికి మంత్రి దుర్గేష్ కసరత్తు



కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం వేళ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు

మిగతా 2లో

## జై ఆంధ్రప్రదేశ్..
## జయహో అమరావతి



'ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని

ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై లోకసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ బిల్లును గురువారం రాజ్యసభకు ముందుకు వెళ్లనుంది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై లోకసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లును గురువారం రాజ్యసభకు

మిగతా 2లో

## ఆయనకు ఒక్క తెలుగు ఎంపీ అయినా
## మద్దతివ్వకపోవడం ఈ గడ్డ చేసుకున్న దౌర్భాగ్యం

**"మన ఎంపీలకు స్వలాభం మిన్న, రాష్ట్ర ప్రయోజనాలు సున్నా.**

●ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.


●రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు.



ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను

మిగతా 2లో

## నాటో నుంచి వైదొలుగుతాం



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా తప్పుకోవడాన్ని తాను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన హింట్ ఇచ్చారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా

మిగతా 2లో

## 35 దేశాలతో "హార్ముజ్" సమావేశం..



గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాటో దేశాలు అమెరికాకు సహకరించకపోయినా, గల్ఫ్ లోని

మిగతా 2లో

## 'రాబోయే నెలలు మాములుగా ఉండవు'



పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది.

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే నెలలు సులభంగా ఉండవని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి

మిగతా 2లో

## అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం.. ఇది చారిత్రాత్మక ఘట్టం



❖ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని నిర్ధారిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

❖ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రాత్మక, కీలకమైన ఘట్టమని అభివర్ణించారు.

❖ఈ చరిత్రాత్మక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

మిగతా 2లో

➤ఏపీ రాజధాని అమరావతి విషయంలో తాము వ్యతిరేకం కాదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.

➤అమరావతి పేరిట దోపిడీ చేయడానికి చంద్రబాబు ఎత్తుగడలు వేశారని ఆరోపించారు

➤రాజధాని అమరావతి నిర్మాణానికి లక్ష ఎకరాలు సేకరిస్తున్నారని, నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు అవసరముంటుందని ఇది ఆచరణలో సాధ్యం కాని పని అని విమర్శించారు.

➤అంత ఖర్చును రాష్ట్రం భరించగలదా ఆలోచించాలని, ఆ భారం ప్రజలపై పడవద్దనే అభ్యంతరం చేశామని పేర్కొన్నారు.

➤రాజధాని విషయంలో సూచించిన ప్లాన్ బీ మావిగన్ ( మచిలీపట్నం, విజయవాడ, గుంటూర్) మధ్యన రాజధాని అనుకూలమని, అందుకు కావాలసిన నేషనల్ హైవే కూడా ఉందని ప్రభుత్వానికి సూచించామని తెలిపారు.

## అమరావతి పేరుతో దోపిడీకి
# చంద్రబాబు ప్లాన్

**ఏమిటీ 'మావిగన్' ప్లాన్?**

**అమరావతి.. అవినీతి రాజధాని**


**మూడు రాజధానుల నిర్ణయంలో స్వార్థం లేదు**

అమరావతి : ఏపీ రాజధాని అమరావతి విషయంలో తాము వ్యతిరేకం కాదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అమరావతి పేరిట దోపిడీ చేయడానికి చంద్రబాబు ఎత్తుగడలు వేశారని ఆరోపించారు. బుధవారం

మిగతా 2లో



## చంద్రబాబు హీరో... జగన్ విలన్



▶▶ఉచిత విద్యుత్ అమలుతో నేతన్నలకు ఆర్థిక మేలు

▶▶ఏటా రూ.150 కోట్ల వ్యయం

▶▶మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచితం

▶▶రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు

▶▶రాష్ట్ర పతనాన్ని కోరుకుంటున్న జగన్

రాష్ట్రంలో వరుసగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు ప్రజల మనస్సుల్లో హీరోగా నిలిచారని, రాష్ట్ర పతనాన్ని

మిగతా 2లో

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల



**ప్యాపిలి ఏప్రిల్ 01 (సీమ కిరణం న్యూస్ ) :** మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల పాల్గొని అధికారులు, ఆ గ్రామ టిడిపి నాయకులు బి.ప్రతాప్ కృష్ణుడు, చిన్న రంగస్వామి, యర్రకొండ వెంకటేష్ తో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ ను అందించారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నామని మీ వంతు బాధ్యతగా తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు , మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు,వలసల రామకృష్ణ,ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు మెట్టుపల్లె సుదర్శన్,శ్రీకాంత్ నాయుడు, బిజెపి నాయకులు కెసి. మద్దిలేటి, బిజెపి మండల అధ్యక్షులు కెబి. దామోదర్ నాయుడు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకుల చిరకాల స్వప్నం 'ఎస్టీ' సాధనకై ఐక్యంగా పోరాడాలి

ఎం.వి.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు పులికొండన్న



**ప్యాపిలి, ఏప్రిల్ 1 (సీమ కిరణం న్యూస్):** వాల్మీకులను తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలని, వారి చిరకాల వాంఛ అయిన ఎస్టీ సాధన దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేయాలని మాదిగ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి ( ఎం వి ఆర్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులికొండన్న మాట్లాడుతూ.. వాల్మీకుల సామాజిక, ఆర్థికాభివృద్ధి కేవలం ఎస్టీ రిజర్వేషన్ల ద్వారానే సాధ్యమని, ఈ లక్ష్యం నెరవేరే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి వాల్మీకి బిడ్డ ఐక్యమత్యంతో ఉద్యమించాలని, జాతి ప్రయోజనాలే పరమావధిగా ముందుకు సాగాలని కోరారు. వాల్మీకి మహర్షి ఆశయ సాధనలో భాగంగానే ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు రంగాపురం హనుమప్ప, బంగి నాగరాజు, పాలెగారి మధుసూదన్ రాజు, రంగనాయకులు,పరంగి వెంకటేష్,రామకృష్ణ,మధు, మనోజ్,బంగి ప్రభాకర్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

## మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా

మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తా

వెల్దుర్తి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి

వెల్దుర్తి నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ రెడ్డి



**వెల్దుర్తి, ఏప్రిల్ 01, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి మండల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తామని వెల్దుర్తి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం వెల్దుర్తిలో ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఎంపీడీవో గా చంద్రశేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డిని పరిచయం చేసుకున్నారు. వెల్దుర్తి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న సుహాసినమ్మ మార్చి 31న పదవీవిరమణ చేయడంతో ఆమె స్థానంలో చంద్రశేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు.

## ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు పెన్షన్ లు పంపిణీ





**వెల్దుర్తి, ఏప్రిల్ 01, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు గుంటుపల్లి గ్రామంలో ఈనెల 1న వృద్ధాప్య వితంతు వికలాంగుల పింఛన్లలను గుంటుపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ చేశారు.

# ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందించడమే లక్ష్యం

బోయినపల్లి గ్రామ సర్పంచ్ శివజ్యోతి

వాటర్ పైప్లైన్ పనులకు రూ.14 లక్షలు వ్యయం

తాగునీటి సమస్యకు ద

శాశ్వత పరిష్కారం : సర్పంచ్ శివజ్యోతి



**వెల్దుర్తి, ఏప్రిల్ 01, (సీమకిరణం న్యూస్) :** ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందించడమే లక్ష్యమని బోయినపల్లి గ్రామ సర్పంచ్ శివజ్యోతి తెలిపారు. బుధవారం వెల్దుర్తి మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి. ముఖ్యంగా గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వాటర్ పైప్లైన్ పనులకు సుమారు రూ.14 లక్షలు వ్యయం చేసి పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ శివజ్యోతి తెలిపారు. ఈ పనుల వల్ల గ్రామంలోని పలు వీధులకు సులభంగా తాగునీరు అందే విధంగా వ్యవస్థను మెరుగుపరిచామని వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పంచాయతీ ప్రత్యేకంగా ఈ పనులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయడం జరిగిందన్నారు. పైపులైన్ పనులు పూర్తవడంతో ఇప్పుడు ప్రజలకు సులభంగా నీటి సరఫరా అందుబాటులోకి వచ్చిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గ్రామంలోని స్మశాన వాటికకు వచ్చే ప్రజలకు సౌకర్యం కల్పించే ఉద్దేశంతో స్మశాన వాటిక బయట కాళ్లు కడుక్కోవడానికి ప్రత్యేకంగా నీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక సింటెక్స్ ట్యాంకును ఉచితంగా ఏర్పాటు చేయించి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాట్లు చేశారు. దీంతో అంత్యక్రియలకు వచ్చే గ్రామస్తులు మరియు ఇతరులు సౌకర్యంగా నీటిని వినియోగించుకునే అవకాశం కలిగింది.గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని సర్పంచ్ శివజ్యోతి తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరచడం, ప్రజలకు అవసరమైన సదుపాయాలను అందించడం లక్ష్యంగా తీసుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లిగ్రామ సర్పంచ్ శివజ్యోతి, పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని కోరుకున్నారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ చర్యలు భవిష్యత్తులో గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లోని డిమెర్జర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి







**(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 1(సీమకిరణం న్యూస్) :** గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పటి ( ఏపీ తెలంగాణ) రెండు రాష్ట్రాలకు సంబంధించిన సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లోని డీమెర్జర్ సమస్యలకు సంబంధించి హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి,మరియు తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,తెలంగాణ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎఫ్ఎసి) షేక్ యాస్మిన్ భాష ఐఏఎస్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో డీమెర్జర్ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు వారు జారీ చేశారు.అదేవిధంగా రెండు రాష్ట్రాల సంస్థల ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రావిడెంట్ ఫండ్ (ఈ డి ఎఫ్) గురించి వారు చర్చించడం జరిగింది.

## ఎస్సీల విశ్వతస్థాయి సమావేశం కు హాజరైన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు...



**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 01 (సీమకిరణం న్యూస్) :-** నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో సింగనమల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి ఆంజనేయులు మాట్లాడుతూ మొన్న 30వ తారీకు నా జరిగిన ఎస్సీల విస్తృత స్థాయి సమావేశము నకు సింగనమల నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసి విజయవంతం చేసినందుకు గ్రామ కార్యకర్తలకు మండల స్థాయి నాయకులకు నియోజకవర్గ స్థాయి జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటుఅదేవిధంగా సింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు గానీ దళితులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ అండగా ఉంటూ వారిని కాపాడుకొనేందుకు వారు అభివృద్ధి కొరకు పేద ప్రజలకు అందాల్సిన పథకాలు కానీ భూమి సమస్యలు గాని ఇలాంటి సమస్యలు ఎదురైనా గాని వారికి అండగా ఉంటూ వారిని కాపాడుకొనే బాధ్యత మా నాయకుడు నియోజకవర్గ ప్రజలకు వెన్నంటే ఉంటూ ఉంటారని అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే ఈ నియోజకవర్గానికి డాక్టర్ సాకే శైలజనాథ్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఆయన గెలుపు కోసం మేము ఒక సైనికుడిలా కష్టపడి పని ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సింగనమల నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కల్లూరు ప్రసాద్ మాట్లాడుతూ. పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ పేరుతో పి పి పి విధానాన్ని అమలు చేస్తూ ఇంతవరకు రాష్ట్రంలో ఒక్క ఆసుపత్రి నిర్మించిన పాపను పోలేదు ఒక డాక్టర్ను అపాయింట్ చేసిన పాపాన పోలేదు అదేవిధంగా విద్యార్థులకు గతంలో జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన పథకాలు ఫీజు రియంబర్స్మెంట్ జగనన్న విద్యా దీవన. వసతి దీవెన అమ్మ ఒడి ఇలా పలు పథకాలను పెట్టి విద్యను ప్రోత్సహించారు అయితే ఈనాటి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో అరాకొరగా కొద్దిమందికి 15000 అని చెప్పి 14000 అని మాత్రమే కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుతున్నదని కూటమి ప్రభుత్వంపై దుయ్యబట్టారు


**ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు మాట్లాడుతూ..**

దివంగనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో నలుమూలల పాదయాత్ర చేసి పేద ప్రజల కష్టాలను తెలుసుకొని అనారోగ్యంతో బాధపడుతూ ఎంతోమంది ప్రాణాలను కోల్పోయిన విషయం తెలుసుకొని ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది ప్రాణాలను కాపాడి దేవుడయ్యాడు ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకేస్తూ మరిన్ని జబ్బులను ఆరోగ్యశ్రీలో వర్తింపజేస్తూ పథకానికి మరింత పూర్తిని ఇచ్చారు ఈనాడు పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వము ఆరోగ్య శ్రీ పథకానికి బిల్లులు మంజూరు చేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి ఎంతో మందికి అందాల్సిన భాగ్యశ్రీ సేవలను ఈనాటి ప్రభుత్వము బిల్లులను మంజూరు చేయకుండా ఆపడం చాలా బాధాకరం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గ్రహించి పేదలు ఆరోగ్యవంతులుగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందనే విషయాన్ని గ్రహించి అదేవిధంగా సత్య కుమార్ కి కూడా ఒకటే తెలియజేస్తున్నాం బిల్లులను తొందరగా ఆసుపత్రులకు చెల్లించి నీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇదే తంతును కొనసాగిస్తే ప్రజల ఆరోగ్యానికి కాపాడుకోవడం కోసం పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మా నాయకుడు డాక్టర్ సాకే శైలజనాథ్ నాయకత్వంలో సిద్ధమవుతామని హెచ్చరించారు అదేవిధంగా ఈ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే డాక్టర్ సాకే శైలజనాథ్ ఎమ్మెల్యే కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయనను గెలిపించుకోవడానికి ఈ నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు వేచి చూస్తున్నాయని అదేవిధంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా వైస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవడానికి పార్టీ శ్రేణులు సమయం కోసం వేచి చూస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలోమంత్రి ఆంజనేయులు,సింగనమల నియోజకవర్గం సెల్ అధ్యక్షులు కల్లూరు ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి రవికుమార్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే రామాంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్, సూర్యనారాయణ, స్వామి ఎస్సీ సెల్ నాయకులు మల్లె పోగుల నాగేష్, వెంకటాపురం నాగేంద్ర, తదితరులు

## అమరావతి రాజధానితో ప్రజల కలల సహకారానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు...

రాజధాని అమరావతికి చట్టబద్ధతను వ్యతిరేకించి చరిత్ర హీనుడిగా మిగిలిపోవద్దు జగన్మోహన్ రెడ్డి..

జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ...



**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 01 (సీమకిరణం న్యూస్) :-** రాజధాని అమరావతిపై జగన్ వ్యాఖ్యల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ జగన్ తన దుష్ట, విధ్వంసకర ఆలోచనలకు విరుద్ధంగా రాజధాని అమరావతికి పార్లమెంటు ద్వారా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో జగన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని, దీంతో నిరాశానిస్పృహలకు లోనై రాజధానిపైన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపైనా అవాకులు చవాకులు, అసందర్భ వ్యాఖ్యలు చేసి జగన్‌రెడ్డి రాజకీయంగా మరింత దిగజారిపోయాడన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు అంటూ మూడుముక్కల ఆట ఆడి కాలయాపన చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వంచించిన సంగతి మర్చిపోయావా అంటూ ఎద్దేవా చేశారు. నీ పాలన హయాంలో కనీవిని ఎరుగని రీతిలో అమరావతి రైతులు పోరాటం చేసి అవమాన పడ్డ సంగతి ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు. అమరావతి రాజధానికి తాను వ్యతిరేకం కాదంటూ అమలు చేసిన కొద్ది గంటల్లోనే లోక్సభ నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.అమరావతి రాజధాని బిల్లుపై వ్యతిరేకత చూపి నీ మోసపూరిత వైఖరిని బయట పెట్టడం చరిత్ర హీనమవుతుందని చెప్పుకొచ్చారు బండి ఆదినారాయణ.గతంలో రాష్ట్ర శాసన సభ సాక్షిగా కనీసం 33,000 ఎకరాల్లో అమరావతిలో రాజధానిని నిర్మించాలని సూచించిన జగన్‌రెడ్డి అనంతరం విశాఖపట్నంలోని విలువైన వేలాది ఎకరాల భూములను బినామీలపరం చేసి మూడు ముక్కలాటకు తెరతీసి కేవలం తన కుటుంబం కోసం విశాఖపట్నంలో రూ.500 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన జగన్ రెడ్డి ప్రస్తుతం శర వేగంగా జరుగున్న అమరావతి నిర్మాణ పనుల్లో లొసుగులు వెతకడం ఆయనలో పాతుకుపోయిన పచ్చకామెర్ల వ్యాధికి ప్రత్యక్ష తార్కాణమని బండి ఆది నారాయణ ఎద్దేవా చేశారు.రాజధాని అమరావతి చట్టబద్ధత దిశగా రాష్ట్ర శాసన సభ తీర్మానం చేసిన అనతి కాలంలోనే కేంద్రంలోని కూటమి ప్రభుత్వం ఈ దిశగా లోక్ సభలో బుధవారంనాడు బిల్లును ప్రవేశింపజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బిల్లును ఆమోదింపజేసినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, హోం మంత్రి శ్రీ అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీలకు కూడా జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## గిర గిరగిర గింగిరాగిరే..

# పాతాళంలోకి రూపాయి

ఇంట్రాడేలో 95కు పడిపోయిన విలువ

చివర్లో 15 పైసలు పెరిగి 94.70 వద్ద ముగింపు



రూపాయి పాతాళంలోకి పడిపోయింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తలు మొదలైనప్పటి నుంచి వేగంగా క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ సోమవారం భారీగా పతనం చెందింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తొలిసారిగా 95 మార్క్‌ను అధిగమించింది. ఇంట్రాడేలో 95.22 కనిష్ఠాన్ని తాకిన రూపాయి విలువ ఈ పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి రిజర్వ్‌బ్యాంక్‌రంగంలోకి దిగడంతో చివర్లో 15 పైసలు ఎగబాకి 94.70 వద్ద ముగిసింది. 165 పైసల శ్రేణిలో కదలాడిన డాలర్‌-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు వరుసగా 31 రోజులుగా పతనం చెందుతూనే ఉన్నది. రిజర్వ్‌బ్యాంక్ ప్రతీరోజూ ట్రేడింగ్ ముగింపు నాటికి ఆన్‌షోర్ మార్కెట్లో బ్యాంకులు 100 మిలియన్ డాలర్ల వరకే ఓపెన్ పొజిషన్లు ఉంచుకునేలా కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఫారెక్స్ మార్కెట్ ప్రారంభంలో 128 పైసలు లాభపడి 93.57కి చేరుకున్నది. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు రూపాయి విలువ 4 శాతానికి పైగా పతనం చెందింది. మార్చి 27న 94.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల అంశాలు రూపాయి పతనాన్ని ఎగదోశాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 115 డాలర్ల వద్దకు చేరుకోవడం రూపాయి పతనానికి ఆజ్యంపోశాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. ముడి చమురు పెరగడంతో దిగుమతుల భారం మరింత పెరుగుతున్నదన్న అంచనాతో మదుపరులు ఆందోళనకు గురయ్యారు.

### 2025-26లో 10 శాతం డౌన్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూపాయికి అచ్చిరాలేదు. ఈ ఏడాది ఏకంగా రూపాయి విలువ 10 శాతం వరకు నష్టపోయింది. గడిచిన 14 ఏండ్లలో ఇదే అతిపెద్ద పతనం కావడం విశేషం. 2011-12లో అత్యధికంగా 12.4 శాతం పడిపోయిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు గురికావడం, ద్రవ్య లభ్యత పరిస్థితులు మరింత కఠినతరం కావడం రూపాయి పతనానికి ఆజ్యంపోసింది. కరెన్సీ పతనానికి అడ్డుకట్ట వేయడానికి రిజర్వ్‌బ్యాంక్ గత మూడు నెలల్లో 55.073 బిలియన్ డాలర్లను విక్రయించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

## భగ్గుమన్న పుత్తడి, వెండి..

# రూ.3,700 పెరిగిన తులం ధర

రూ.7 వేలు అధికమైన కిలో వెండి



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో ఈ రెండు లోహాల ధరలు 3 శాతం వరకు ఎగబాకాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. కిలో వెండి ఏకంగా రూ.2.37 లక్షలకు చేరుకోగా, బంగారం రూ.1.51 లక్షలు అధిగమించింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి కిలో వెండి రూ.7 వేలు లేదా 3.04 శాతం అందుకొని రూ.2,37,000కు చేరుకున్నది. గత శుక్రవారం ఈ ధర రూ.2.30 లక్షలుగా ఉన్నది. అలాగే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.3,700 లేదా 2.5 శాతం అధికమై రూ.1,51,500 పలికింది. అంతకుముందు ఇది రూ.1,47,800గా ఉన్నది. పెండ్లిళ్ల సీజన్ ప్రారంభంకావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు పసిడి కొనుగోళ్లు ఊపందుకున్నాయని, తద్వారా ధరలు భారీగా పెరిగాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీస్ సౌమిల్ గాంధీ తెలిపారు. రూపాయి పతనం కూడా ధరలు పెరగడానికి పరోక్షంగా కారణమైందన్నారు. ఈ నెల 2 నుంచి ఇప్పటి వరకు బంగారం ధర రూ.21,300 లేదా 12.3 శాతం తగ్గగా, వెండి రూ.63 వేలు లేదా 21 శాతం చొప్పున పతనం చెందాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 38.68 డాలర్లు లేదా ఒక్క శాతం బలపడి 4,531.67 డాలర్లకు చేరుకోగా, వెండి 1.35 శాతం అందుకొని 70.72 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## సెమాగ్లుటైడ్ ఎగుమతులు ఆరంభించిన హెటిరో

HETERO

ప్రముఖ ఫార్మా దిగ్గజం హెటిరో మరో ఔషధాల ఎగుమతులను ప్రారంభించింది. మధుమేహం, ఊబకాయం చికిత్సలో వాడే జనరిక్ ఔషధం సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ల ఇతర దేశాలకు ఎగుమతులను ప్రారంభించినట్టు కంపెనీ ప్రకటించింది. ఈ మందులను ట్రూగ్లిక్స్, రోల్మోడ్ల్, మోటో జీ బాండ్ల పేరుతో విక్రయించనున్న ఈ ఔషధాలను ఆఫ్రికా, ఆసియా, మధ్యతూర్పు దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు కంపెనీ ఎండీ వంశీకృష్ణ బండి తెలిపారు. ప్రస్తుతం కొన్ని దేశాలకు మాత్రమే ఎగుమతి చేస్తున్న సంస్థ.. దశల వారీగా వీటిని 75 దేశాలకు ఎగుమతి చేయనున్నట్టు ప్రకటించారు.

# 18.60 లక్షల కోట్ల సంపద ఆవిరి.. రెండురోజుల్లో నష్టపోయిన మదుపరులు



ముంబై, మార్చి 30 : దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు తోడు దేశీయ కరెన్సీ విలువ పాతాళానికి పడిపోవడంతో 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి రోజు కూడా నష్టాలనే చవిచూశాయి సూచీలు. క్రూడాయిల్ భగ్గుమంటుండటం పతనానికి ఆజ్యంపోసింది. ఆసియా మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతుండటం, విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఇంట్రాడేలో 1,800 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 72 వేల పాయింట్ల కిందకు పడిపోయింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 1,635.67 పాయింట్లు లేదా 2.22 శాతం నష్టపోయి 71,947.55 వద్ద ముగిసింది. సూచీల్లో 3,563 షేర్లు పతనం కాగా, 876 షేర్లు మాత్రమే లాభపడ్డాయి. మరో సూచీ ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 488.20 పాయింట్లు లేదా 2.14 శాతం కోల్పోయి 22,331.40 వద్ద స్థిరపడింది. స్టాక్ మార్కెట్ల భారీ పతనంతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. వరుసగా రెండు రోజుల్లో సెన్సెక్స్ 3,325.9 పాయింట్లు లేదా 4.44 శాతం నష్టపోవడంతో మదుపరులు రూ.18.60 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్‌ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.18,60,662.29 కోట్లు కరిగిపోయి రూ.4,12,41,172.45 కోట్ల(4.36 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. అమెరికా-ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సెన్సెక్స్ 9,339.64 పాయింట్లు లేదా 11.48 శాతం నష్టపోయింది. పశ్చిమాసియాలో రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, దీంతో ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశాలుండటం మదుపరుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని జియోజిట్ ఫైనాన్షియల్ రిసెర్చ్ అధినేత వినోద్ నాయర్ తెలిపారు.

### బజాజ్ ఫైనాన్స్ షేరు 5.09 శాతం పతనం చెంది టాప్ లూజర్‌గా నిలిచింది.

వీటితోపాటు ఎస్బీఐ, ఇండిగో, బజాజ్‌ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్, అదానీపోర్ట్స్, ఎటర్నల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్ షేర్లు ఒక్క శాతానికి పైగా కోల్పోయాయి.

హెచ్‌యూఎల్, టాటా స్టీల్, టైటాన్, మారుతి, టెక్ మహీంద్రా, రిలయన్స్ షేర్లు పతనం చెందాయి.

### పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేరు లాభపడింది.

2025-26 ఆర్థిక సంవత్సరంలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 5,467.37 పాయింట్లు లేదా 7 శాతం నష్టపోగా, నిఫ్టీ కూడా 1,187.95 పాయింట్లు లేదా 5 శాతం కోల్పోయింది.

### నేడు మార్కెట్లకు సెలవు

మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు మూసివేసివుంచనున్నారు. మహావీర్ జయంతి సందర్భంగా బీఎస్‌ఈ, అటు ఎన్‌ఎస్‌ఈలు సెలవు పాటించనున్నాయి. అలాగే ఈ శుక్రవారం(ఏప్రిల్ 3) గుడ్‌ఫ్రైడే సందర్భంగా సూచీలు సెలవుపాటించనున్నాయి. దీంతో ఈవారంలో సూచీల ట్రేడింగ్ మూడు రోజులకు పరిమితం కానున్నది.

# MSME । పేరుకే ఎంఎస్‌ఎంఈ పాలసీ!.. జీవోల ఊసెత్తని రాష్ట్ర సర్కార్..

## రెండు సంవత్సరాలు గడిచినా అమలుకు నోచని వైనం

రెండు సంవత్సరాలు గడిచినా అమలుకు నోచని వైనం

త్వరలోనే ఉత్తర్వులిస్తామని అసెంబ్లీలో ప్రభుత్వ వివరణ

హైదరాబాద్, మార్చి 28 (నమస్తే తెలంగాణ) : ఎంఎస్‌ఎంఈ రంగం అభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఖరి ఆరంభశూరత్వంగా మారింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నూతన పాలసీని ప్రవేశపెట్టి రెండేండ్లు కావాస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు విడుదల చేయకపోవడమే ఇందుకు నిదర్శనం. చిన్నతరహా యూనిట్లు నెలకొల్పాలనుకునేవారు ప్రభుత్వ ఉత్తర్వులకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.South Asians & Diaspora రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంఎస్‌ఎంఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కొత్త పాలసీని ప్రవేశపెడతామని ప్రకటించింది. సెప్టెంబర్ 2024లో ఎంఎస్‌ఎంఈ పాలసీ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా రాబోయే ఐదేండ్లలో రూ.4వేల కోట్ల పెట్టుబడితో 25వేల కొత్త యూనిట్లు, 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రకటించింది. పరిశ్రమలకు అవసరమైన భూములు, రుణాలు, ముడి సరుకు, సాంకేతికత, నైపుణ్యం, మార్కెటింగ్ తదితర ఆరు ప్రధాన సవాళ్లను పరిష్కరించడంపై ఈ పాలసీ దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు.తెలంగాణ పర్యాటకం ఇందులో ముఖ్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల్లోని ప్రోత్సాహకాలనే కాస్త అటుఇటుగా మార్చి అమలుచేయాలని నిర్ణయించారు. మూలధన పెట్టుబడిపై 25శాతం వరకు సబ్సిడీలు, ప్రత్యేక ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల ఏర్పాటు, సిడ్బీతో కలిసి మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను చేర్చారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే భూములకు సంబంధించి గతంలో 33శాతం రాయితీ ఉండగా, కొత్త పాలసీలో దాన్ని 50 శాతానికి పెంచారు. జీఎస్‌డీపీలో ఎంఎస్‌ఎంఈల వాటాను 10 శాతం పెంచాలని, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని, ఈ-కామర్స్ ద్వారా మార్కెట్ అవకాశాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. టాటా టెక్నాలజీస్ సౌజన్యంతో రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ)గా మార్చడం ద్వారా పరిశ్రమలకు నైపుణ్యం గల సిబ్బందిని అందించాలని నిశ్చయించారు. స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటుచేసి పరిశ్రమలకు నైపుణ్యాలను వృద్ధి చేయాలని నిర్ణయించారు.

### కేంద్ర పథకాలు తమవిగా చెప్పుకుంటున్న సర్కార్



అయితే, పాలసీకి సంబంధించి ఘనంగా మార్గదర్శకాలు రూపొందించిన ప్రభుత్వం, ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఎంఎస్‌ఎంఈల ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ.. నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీని తెచ్చినట్టు, మార్గదర్శకాలు కూడా రూపొందించినట్టు, త్వరలోనే ఉత్తర్వులు జారీచేస్తామని వెల్లడించింది. అంతేకాకుండా పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ, పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఎంఎస్‌ఎంఈలకు సహకారం అందిస్తున్నట్టు తెలిపింది. పాలసీ ప్రవేశపెట్టి రెండేండ్లు కావస్తున్నా ఇంతవరకు ఉత్తర్వులు జారీచేయకపోగా, కేంద్ర ప్రభుత్వ పథకాలను తాము అమలు చేస్తున్నట్టు చెప్పడం విమర్శలకు తావిస్తున్నది. కొత్త పాలసీ అమల్లోకి వస్తే అదనపు ప్రయోజనాలు పొందవచ్చనే ఉద్దేశంతో చాలామంది పారిశ్రామికవేత్తలు ఎదురుచూస్తున్నారు.

### ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ప్రధానాంశాలు..

ఆర్థిక ప్రోత్సాహకాలు, స్థిర మూలధన పెట్టుబడిపై 25శాతం సబ్సిడీ.

మహిళలు, ఎస్సీ/ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 20శాతం అదనపు సబ్సిడీ.

మౌలిక సదుపాయాలు, ఎంఎస్‌ఎంఈ పార్‌లు, ప్రైవేట్ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలు.

నిధుల లభ్యత, కష్టాల్లో ఉన్న పరిశ్రమలకు మద్దతుగా ప్రత్యేక 'నిధి' ఏర్పాటు.

సిడ్బీతో కలిసి ప్రత్యేక సదుపాయాలు

65 ఐటీఐలను టాటా గ్రూప్‌తో కలిసి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటరు పరిశ్రమల శాఖలో ప్రత్యేక విభాగం(డెడికేటెడ్ వింగ్), 40 కీలక పారామీటర్లతో నిరంతర పర్యవేక్షణ.

**ముఖ్య లక్ష్యాలు..**

రాష్ట్ర జీఎస్డీపీలో ఎంఎస్‌ఎంఈల వాటా10 శాతం పెంచడం.

స్థానిక తయారీని ప్రోత్సహించడం, ఈ-కామర్స్ ద్వారా మారెట్ అవకాశాలు విస్తరించడం.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీఎఫ్‌సీ మరియు సీబీటీఎఫ్‌ల బలోపేతం.

# FII । ఎఫ్‌ఐఐలకు యుద్ధ భయాలు..

# మార్చి నెలలో లక్ష కోట్ల రూపాయలకు పైగా వెనుకకు



న్యూఢిల్లీ, మార్చి 28: విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల(ఎఫ్‌ఐఐ)పై యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు రోజురోజుకు పెరుగుతుండటం వీరిలో ఆందోళన నెలకొన్నది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లో లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిన వీరు ప్రస్తుతం వీటిని వెనక్కి తీసుకునే పనిలో పడ్డారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు అంటే నెల రోజుల్లో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను తరలించుకుపోయారు. మార్చి నెలలో ఏకంగా రూ.1,12,244 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకున్నట్టు నేషనల్ సెక్యూరిటీస్ అండ్ డిపోజిటరీర్స్ లిమిటెడ్(ఎన్‌ఎస్‌డీఎల్) తాజా గా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఒక నెలలో రికార్డు స్థాయిలో నిధులను వెనక్కి తీసుకోవడం ఇదే తొలిసారి. గతంలో అక్టోబర్ 2024లో రూ.94,017 కోట్ల తరలింపు తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. ఈక్విటీలతోపాటు డెబిట్, క్రెడిట్ మార్కెట్ల నుంచి ఎఫ్‌ఐఐలు రూ.1,23,688 కోట్ల విక్రయాలు జరిపారు. అలాగే జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో రూ.1,15, 124 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఫిబ్రవరిలో రూ.22,615 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్‌ఐఐలు.. ఆ మరుసటి నెలలో రివర్స్‌గేర్‌ను వేశారు. ఇదే సమయంలో ఎఫ్‌ఐఐలు మ్యూచువల్ ఫండ్లలో రూ.1,398 కోట్ల పెట్టుబడులు పెట్టడం విశేషం.

### చమురు ధరలు కూడా..

ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో చమురును అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో ముందు వరుసలో భారత్ ఉండటంతో విదేశీ మదుపరులు ఆందోళనకు గురవుతున్నారు. ఫలితంగా భవిష్యత్తులో ఈక్విటీలు కుప్పకూలే ప్రమాదం ఉన్నదని గుర్తించిన ఎఫ్‌ఐఐలు..ముందుగానే తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. రంగాలవారీగా చూస్తే ఆర్థిక సేవల రంగాల్లో పెట్టుబడుల్లో రూ.31,831 కోట్లను వెనక్కి తీసుకున్న ఎఫ్‌ఐఐలు..ఆటోమొబైల్ రంగం నుంచి రూ.4,807 కోట్లను ఉపసంహరించుకున్నట్టు నివేదిక వెల్లడించింది. ఇదే సమయంలో క్యాపిటల్ గూడ్స్‌లో రూ.3,897 కోట్ల పెట్టుబడులు పెట్టిన విదేశీ మదుపరులు..కెమికల్స్, కన్జ్యూమర్ సర్వీసెస్, మెటల్, మైనింగ్ రంగాల్లో రూ.1,000 కోట్ల నిధులను చొప్పించారు. దేశ ఆర్థిక పరిస్థితులు, కార్పొరేట్ల ఫలితాల ఆధారంగా విదేశీ మదుపరులు దృష్టి సారిస్తున్నారని, వీటికి తోడు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా పెట్టుబడుల ఉపసంహరణకు కారణాలని బీఎన్‌పీ పరిబాస్ వెల్లడించింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com